ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ : 29.10.2025 సమయం.18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. మొంథా తుఫాను పరిస్థితి నెదుర్కోవడానికి NDRF, SDRF బృందాల సమన్వయంతో అవసరమైన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

2. పరీవాహక ప్రాంతాలలో కురుస్తున్న భారీ వర్షాలకు పలు జలాశయాల గేట్లు ఎత్తి వేశారు.

3. తుఫాను ప్రభావంతో ఈరోజు, రేపు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో అతి భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

4. భారతీయతకు అద్దం పట్టే విద్యా విధానాన్ని పునః ప్రవేశపెట్టాలని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ విద్యావేత్తలను కోరారు.

**ముఖ్యమంత్రి సమీక్ష**

మొంథా తుపాన్ ప్రభావంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారుల తో సమీక్షించారు. కళ్లాల్లో ధాన్యం ఆరబోసిన నేపథ్యంలో ఎటువంటి నష్టం వాటిల్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని , ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల్లోనూ తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. మొంథా తుపాను ప్రభావం ఉమ్మడి ఖమ్మం , ఉమ్మడి వరంగల్, ఉమ్మడి నల్గొండ జిల్లాల్లో అధికంగా ఉండడం.. హైదరాబాద్ సహా ఇతర జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తుండడంతో అన్ని శాఖల

అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. మొంథా తుపాన్ ప్రభావం అధికంగా ఉన్న జిల్లాల్లో ఎస్‌డీఆర్‌ఎఫ్ , ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు సమన్వయం చేసుకోవాలని.. జిల్లా కలెక్టర్లు ఆయా బృందాలకు తగిన మార్గదర్శకత్వం వహించాలని ముఖ్యమంత్రి సూచించారు. లోతట్టు ప్రాంతాల్లోని కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలని, నీటి పారుదల శాఖ అధికారులు , సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లు , క్షేత్ర స్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సూచించారు. హైదరాబాద్ నగరంలో ప్రజల నుంచి వచ్చే వినతులకు జీహెచ్‌ఎంసీ , హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది తక్షణమే స్పందించాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు.

ప్రెస్ నోట్

**కోమటి రెడ్డి**

మొంథా తుఫాను కారణంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రహదారులు, భవనాల శాఖ అధికారుల కు రోడ్లు , భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పలు సూచనలు చేశారు. అధికారులు ప్రతి ఒక్కరు క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని , అవసరం అయితే తప్పా ఎవరూ సెలవుపై వెళ్లొద్దనీ మంత్రి స్పష్టం చేశారు. కాజ్ వే లు, కల్వర్టులు వద్ద ప్రమాద హెచ్చరికలతో ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు.

ప్రెస్ నోట్

**తుమ్మల**

భారీ వర్షాలు , మొంథా తుఫాను తీరం దాటి , దిశ మార్చుకో వడం వల్ల ఖమ్మం , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపధ్యంలో ఆధికారులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు.

రైతులు తమ పంటలను వర్షాల భారీ      నుండి కాపాడుకోవాలని ,  తొందరపడి పంటలను అమ్ముకోవద్దని, వరి కోతలు వాయిదా వేసుకోవాలని సూచించారు.

ప్రెస్ నోట్

**SEETAKKA:**

మొంథా తుఫాను ప్రభావం అధికంగా ఉన్న నేపథ్యంలో పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క మహబూబాబాద్, ములుగు జిల్లాల అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని, ఎటువంటి అత్యవసర పరిస్థితి ఏర్పడినా ఎదుర్కొవడానికి సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరం అయితే తప్పా బయటకు వెళ్లవద్దని, ముఖ్యంగా పలు ప్రాంతాల్లో వరదలు ముంచెత్తే ప్రమాదం ఉన్నందున జాగ్రత్తగా ఉండాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. జాలర్లు జలాశయాల్లో చేపలు పట్టేందుకు వెళ్లరాదని కోరారు.

**PN**

**RESERVOIRS:**

మొంతా తుఫాను ప్రభావంతో పరీవాహక ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు పలు జలాశయాల గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. పరివాహక ప్రాంతాలలో రాత్రంతా కురిసిన వర్షాల వల్ల ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జంట జలశయాలలో నీటి మట్టాలు గణనీయంగా పెరిగాయి. పరిసర ప్రాంతాల ప్రజల రక్షణకు హైదరాబాద్ మహా నగర నీటి సరఫరా సంస్థ అధికారులు అప్రమత్తంగా వ్యవహరిస్తూ పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. ప్రజలకు ఎప్పటికప్పుడు వరద హెచ్చరికలు చేస్తూ ఎటువంటి పరిస్థితిసైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నారు. ఈరోజు రెండవ రోజు కూడా ఉస్మాన్ సాగర్ ఆరు గేట్లను, హిమాయత్ సాగర్ నాలుగు గేట్లను తెరచి అదనపు జలాలను మూసీ లోకి వదులుతున్నారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ 9 గేట్లను ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. లోయర్ మానేర్ నుంచి రెండు గేట్లు

ఎత్తి దాదాపు 4 వేల క్యూసెక్కుల వరద నీటిని విడుదల చేస్తున్నారు. మిడ్ మానేర్ నుంచి, మొయ తుమ్మెద నుంచి భారీగా వరద వస్తున్నది.

**PTC, PP, KMN, HYD**

**KMM-NLG:**

నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో వర్షాలకు జన జీవనం స్తంభించింది. ఈ ఉదయం నుంచి ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షానికి రెండు జిల్లాల్లో రైతులు కూడా పొలాలకు దూరంగా ఉన్నారు. వర్షాల కారణంగా రెండు జిల్లాల్లో విద్యా సంస్థలకు సెలవు ప్రకటించారు. నల్గొండ జిల్లా, దేవరకొండ మండలం, కొమ్మేపల్లి గిరిజన పాఠశాల భవనంలోకి వరద ప్రవహించడంతో పలువురు విద్యార్థులు అక్కడ చిక్కుకుపోయారు. గోరెకల్ పొంగి పొర్లడంతో దేవరకొండ నుంచి డిండికి వెళ్లే రహదారి కొట్టుకుపోయింది. ఖమ్మం పట్టణంలో పలు కాలనీలు ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. రఘునాథపల్లి మండలం, పాతపల్లి, విఆర్ బంజార మధ్య రోడ్డు దెబ్బతినడంతో చింతకాని మండలం, నాగలవంచ, పాతర్లపాడు వద్ద పోలీసులు వాహనాలను ఆపి వేశారు.

**PTC, KMM/NLG**

**నల్లగొండ**

మొంథా   తుఫాను ప్రభావం కారణంగా సూర్యాపేట జిల్లాలో ఎక్కడా ఎలాంటి నష్టం వాటిల్లకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. ఆయన ఆకాశవాణితో మాట్లాడుతూ...

బైట్...  తేజస్ నందలాల్ పవర్,  కలెక్టర్

**పిటిసి, నల్గొండ**

**WEATHER:**

మొంథా తీవ్ర తుఫాను ఆంధ్రప్రదేశ్ లోని యానాం, మచిలీపట్నం, కళింగపట్నం మధ్య కాకినాడకు దక్షిణాన నర్సాపూర్ సమీపంలో తీరం దాటింది. దీని ప్రభావంతో హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్ జిల్లాల్లోని పలు చోట్ల ఉరుములు, మెరుపులు, పెనుగాలులతో అత్యంత భారీ నుంచి కుంభవృష్టి కురిసే అవకాశం ఉంది. ఈ జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, సూర్యాపేట, జనగామ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, పెనుగాలులతో కూడిన భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కొమురమ్ భీమ్ ఆసిఫాబాద్, నిజామాబాద్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, రంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో ఈరోజు, రేపు భారీ వర్షం కురుస్తుందని వాతావరణ శాఖ తెలియజేసింది. ఆ జిల్లాలకు యెల్లో అలర్ట్ జారీ చేసింది.

**PN**

**RAINFALL:**

మొంథా తుఫాను ప్రభావంతో తెలంగాణలో ఈ మధ్యాహ్నం వరకు 15.4 మిల్లీ మీటర్ల సగటు వర్షపాతం నమోదైంది. వరంగల్ జిల్లాలో అత్యధికంగా వర్షం కురియగా, మహబూబాబాద్, జనగామ, యాదాద్రి భువనగిరి, ఖమ్మం జిల్లాల్లో కూడా భారీ వర్షపాతం నమోదైంది. హైదరాబాద్ నగరంలో కూడా పలు ప్రాంతాల్లో ఎడతెరపి లేని వర్షానికి వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

**ANI**

**RAILWAY:**

తుఫాను కారణంగా రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడడంతో తాజా సమాచారం తెలుసుకోవడానికి రైల్వే శాఖ ప్రత్యేక సమాచార విభాగాలను ఏర్పాటు చేసింది. సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ లో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేసి వివిధ మార్గాల్లో తుఫాను వల్ల ప్రయాణికులకు కలుగుతున్న ఇబ్బందులను తెలుసుకొని తగిన సూచనలు, తాజా సమాచారం అందిస్తున్నారు.

**PN**

**EDUCATION:**

వివేకంతో కూడిన విజ్ఞానం, విలువలతో కూడిన సాంకేతికత, కరుణతో కూడిన ఆవిష్కరణ కలగలిసిన భారతీయమైన విద్యను పున ప్రవేశపెట్టాలని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ విద్యావేత్తలకు విజ్ఞప్తి చేశారు. ఈరోజు హైదరాబాద్ లో కౌన్సిల్ ఆఫ్ బోర్డ్స్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ 54వ వార్షిక సమ్మేళనంలో ప్రసంగించారు. కాలానికి అతీతమైన మానవతా విలువలను, సాంకేతిక పరిజ్ఞానాన్ని మేళవించి విలువలతో కూడిన విద్యకు రూపకల్పన చేయాలని, విద్యావేత్తలను, విధాన నిర్ణేతలను గవర్నర్ కోరారు. వికసిత్ భారత్ అంటే సంపన్నమైన భారత్ మాత్రమే కాదని, సాంస్కృతికంగా, విలువల పరంగా ప్రపంచానికి అన్ని విధాలుగా నేతృత్వం వహించే భారత్ అని జిష్ణుదేవ్ వర్మ తెలిపారు.

**PN**



**CM-RAIN:** Chief Minister Revanth Reddy today reviewed the situation arising from Cyclone Montha and directed officials to remain on high alert. With paddy harvesting underway and grain being dried in several places, the Chief Minister instructed officials to take necessary precautions to prevent damage. He also ordered proper arrangements at paddy and cotton procurement centers. The Chief Minister noted that the cyclone’s impact is likely to be severe in the erstwhile Khammam, Warangal, and Nalgonda districts, with heavy rains lashing Hyderabad and other regions. Revanth Reddy directed all departmental staff to stay vigilant and available at the field level. He instructed district collectors to coordinate with SDRF and NDRF teams for effective rescue and relief operations. He emphasized the need for coordination among departments concerned including Revenue, Electricity, Panchayat Raj, R&B to minimize loss of life, property, and livestock. He further instructed GHMC, HYDRAA, SDRF, and Fire Services personnel in Hyderabad to respond swiftly to public grievances during cyclone impact.PN14

**RAILWAYS:** In view of Cyclone Montha and its impact on train operations, the Indian Railways has set up special help desks to assist passengers with updated train running information. Help desks have been established under the Secunderabad, Hyderabad, and Vijayawada railway divisions to offer timely updates, guidance, and support to travelers facing disruptions due to the cyclone's effect on railway routes. PN 5

**KMM-NLG:** Moderate to heavy rain was reported in erstwhile Nalgonda and Khammam district affecting the normal life. The incessant rains continued to lash these districts since early morning prompting the people from staying away from their farming works. A holiday was declared for schools in erstwhile Nalgonda and Khammam districts today due to rains. Several students were stuck in building of Tribal Welfare Residential School at Kommepally of Devarakonda mandal in Nalgonda district as flood water entered premises. The road connection between Devarakonda and Dindi in Nalgonda district was disrupted due to flowing of Gorekallu stream onto the road. Rainwater reached colonies in low lying areas in Khammam town. The road connection between Pathapally and VR Banjara was also disrupted in Raghunathapalem mandal and vehicles were stopped on Nahulavancha-Patharlapadu in Chinthakani mandal by the police as flood water was overflowing onto the road. PTC/KMM/NLG 13



**RAINFALL:** Telangana recorded 15.4 mm of cumulative average rainfall till this afternoon due to the landfall of Cyclone Montha today. According to Information department Telangana, Warangal district recorded the highest cumulative average rainfall, followed by Mahabubabad , Jangaon, Yadadri Bhuvanagiri, Hanumakonda and Khammam. Meanwhile, Cyclone Montha brought heavy rainfall to Telangana's Warangal district and several parts of Hyderabad, causing traffic congestion in areas such as Habsiguda. ANI 7

**RESERVOIRS:** Following heavy rains in the catchment areas overnight, the twin reservoirs of Osman Sagar and Himayath Sagar recorded a considerable rise in water levels today. The HMWSSB authorities were on high alert, monitoring the situation closely to ensure the safety of residents in the surrounding areas. The water board had already issued flood warnings and advisories to keep the public informed and prepared for any potential emergencies. The authorities opened the floodgates of the twin reservoirs for the second consecutive day and released surplus floodwater into the River Musi. The officials opened six gates of Osman Sagar while four gates of Himayat Sagar were lifted. Officials lifted nine floodgates of Sripada Yellampalli Project and released water downstream. Two

floodgates of the Lower Manair Dam (LMD) were once again lifted to discharge water downstream. Around 4,000 cusecs of water is being released by opening two spillway gates. The dam is receiving steady inflows from the Mid Manair Reservoir and the Moyathummeda rivulet following continuous rainfall in the upper catchment areas. PTC/PP/KMN/HYD 15

**SEETHAKKA:** In the wake of the widespread impact caused by Cyclone Montha, State Minister for Panchayat Raj Dr Danasari Anasuya Seethakka held a teleconference with officials of Mahabubabad and Mulugu districts, severely affected by the storm. The minister directed officials to continuously monitor the situation and remain prepared for emergency measures. She appealed to the public to stay alert and avoid unnecessary movement, especially amid reports of cold weather and flooding in several areas. Seethakka advised farmers and cattle herders to take precautions to safeguard crops and livestock, and urged fishermen not to venture into water bodies, an official statement said. PN 9



**BJP:** State BJP President Ramchander Rao urged party workers across the State to actively participate in relief and rehabilitation efforts for those affected by Cyclone Montha. He appealed to BJP volunteers to work closely with local authorities, disaster management teams, and voluntary organizations to provide essential supplies, food, shelter, and medical aid. DESK 5

**KOMATIREDDY:** Following heavy rains triggered by Cyclone ‘Montha’, Roads & Buildings Minister Komatireddy Venkat Reddy has placed the Department officials on high alert across the state. Speaking over the phone with the department’s ENCs, CEs and SEs, the minister directed that all officials remain vigilant in the field and avoid taking leave unless absolutely necessary. Komatireddy instructed officials to install danger warning boards at causeways and culverts. Meanwhile, Agriculture Minister Tummala Nageswara Rao held telephonic reviews with district Collectors of Khammam and Bhadradri Kothagudem as cyclone altered its course after crossing the coast. Amid heavy rains lashing the joint Khammam region, the minister instructed officials to stay alert and urged farmers to protect their crops, avoid hurried sales, and postpone paddy harvesting until the weather stabilizes. PN 12

**WEATHER:** The Severe Cyclonic Storm “Montha” crossed the Andhra Pradesh & Yanan coasts between Machilipatnam and Kalingapatnam, to the South of Kakinada, close to Narsapur. Due to this Very Heavy to Extremely Heavy Rainfall accompanied with Thunderstorm, Lightning and Gusty winds very likely to occur at isolated places in Mahabubabad,Warangal, Hanumakonda districts of State. A

red alert has been issued to the above districts. Heavy to Very Heavy Rainfall accompanied with Thunderstorm, Lightning and Gusty winds very likely to occur at isolated places in Adilabad, Mancherial, Nirmal, Jagtial, Rajanna Sircilla, Karimnagar, Peddapalli, Jayashankar Bhupalpally, Suryapet, Jangaon, Siddipet, Yadadri Bhuvanagiri districts. An orange alert has been issued. Heavy Rainfall accompanied with Thunderstorm, Lightning and Gusty winds very likely to occur at isolated places in KomuramBheem Asifabad, Nizamabad, Mulugu, Bhadradri Kothagudem, Khammam, Nalgonda, Rangareddy, Medak, Kamareddy districts today and tomorrow. An yellow alert has been issued. PN 14



**EDUCATION:** Telangana Governor Jishnu Dev Varma urged educators to 'reimagine education the Indian way' - one that blends knowledge with wisdom, technology with values, and innovation with compassion. The Governor was addressing the 54th three day Annual Conference of the Council of Boards of School Education (COBSE) in Hyderabad today. The Governor urged educators and policymakers to shape a value-driven education system that harmonises technology with timeless human principles. He said 'Viksit Bharat is not just about a rich Bharat—it is about a culturally enriched, value-driven Bharat that leads the world not only in economy or geopolitics, but in civilization. Addressing the gathering, Secretary Telangana School Education Dr. Yogita Rana, highlighted the importance of human leadership in educational reform. The National Conference, has drawn nearly 100 delegates from more than 70 school boards across India and abroad. PN 12

**HEADLINES**

1. Chief Minister Revanth Reddy instructs district collectors to coordinate with SDRF and NDRF teams for effective rescue and relief operations in view of wide spread impact of cyclone Montha.
2. Gates of many reservoirs across the State opened following heavy rains in catchment areas.
3. Due to impact of cyclone Montha Weather department forecasts Very Heavy to extremely Heavy rainfall in many districts of State today and tomorrow.
4. Telangana Governor Jishnu Dev Varma urges educators to 'reimagine education the Indian way'.

**ORDER**

CM RAIN — KOMATIREDDY – SEETHAKKA – RESERVOIRS –

**BREAK**

- BJP – WEATHER –– KMM NLG – RAILWAYS – EDUCATION – RAINFALL - OTHER ITEMS IF ANY….